# నిత్యావసర వస్తువుల చట్టం - 1955

సెక్షన్ 2 : నిర్వచనాలు

(ఎ) క్రింద పేర్కొన్న వాటిని నిత్యావసర వస్తువులు అంటారు.

1. పశువుల దాణా (నూనె, చెక్క, మిశ్రమ దాణా మొదలైనవి )
2. బొగ్గు, దానిలోంచి ఉత్పన్నమయ్యే ఇతర పదార్థాలు.
3. మోటారు బండ్ల భాగాలు, విడి భాగాలు
4. నూలు, ఉన్ని దుస్తులు , ఔషధాలు
5. ఆహారపదార్థాలు
6. ఇనుము, ఉక్కు వాటి ఉత్పత్తులు
7. కాగితం, ముద్రణా కాగితం, కాగితపు బోర్డు, గడ్డితో చేసే బోర్డు
8. పెట్రోలియం, దాని ఉత్పత్తులు
9. ప్రత్తి, దూది, పత్తి గింజలు
10. ముడి జనుము
11. భారత ప్రభుత్వంచే నిర్ణయించి ప్రకటించబడిన ఏ ఇతర వస్తువులయినా

(బి) ఆహార పంటలు : చెరుకుతో సహా అన్ని రకాలైన పంటలు.

(సి) చెక్కెర : అన్ని రకాల చెక్కెర, అందులో ఖండసారి,బూర మొదలగు పొడిగా ఉన్న చెక్కెర.

సెక్షన్ 3 : నిత్యావసర వస్తువుల సరఫరా, పంపిణీ మొదలైనవాటిని క్రమబద్ధం చేసె అధికారం :

ఆవసరం అనుకున్నప్పుడు కేంద్రప్రభుత్వం నిత్యావసర వస్తువుల నిల్వలు, సరఫరాను అధికం చేస్తుంది. వాటిని సమీకరించి, సరైన ధరలకు ప్రజలకు అందిస్తుంది. భారత రక్షక దళం, సైనిక వ్యవహారాలు శక్తివంతంగా వుండేందుకు అవసరమైన నిత్యావసర వస్తువులను సమీకరించడానికి ప్రభుత్వ ఉత్తర్వు ద్వారా ఉత్పత్తులను, సరఫరాలను, పంపిణీ, వ్యాపార కార్యకలాపాలను క్రమబద్ధం చేసే, నిషేధించే అధికారం ప్రభుత్వానికి వుంది.

సెక్షన్ 6 (ఎ) : ఆహార ధాన్యాలు, వంటనూనె విత్తనాలు, వంటనూనెలు ప్రభుత్వంస్వాధీనం చేసుకోవడం

సెక్షన్ 3 : ప్రకారం జారీ చేయబడ్డ ఏదైనా ఉత్తర్వు మేరకు స్వాధీనపరచుకున్న నిత్యావసర వస్తువుల గురించి పంపబడ్డ రిపోర్టుపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపినా, జరపకపోయినా ఆ వస్తువులను తనిఖీ నిమిత్తం హాజరుపర్చమని కోరవచ్చు. నిబంధనలు ఉల్లంఘించినట్లుగా భావిస్తే ఆ వస్తువులను ప్రభుత్వస్వాధీనం చేసుకోవచ్చు. ఆ వస్తువుల రవాణా మొదలగువాటికి ఉపయోగించిన పరికరాలు, జంతువులు, వాహనాలు మొదలైనవాటిని కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చు.

సెక్షన్ 7 : శిక్షలు

సెక్షన్ 3 క్రింద జారీచేయబడ్డ ఏ ఉత్తర్వునైనా ఎవరైనా ఉల్లంఘిస్తే వివిధ రకాల సెక్షన్ల క్రింద శిక్షిస్తా రు.

సెక్షన్ 8: ప్రయత్నం, ప్రోత్సాహం :

సెక్షన్ 3 ప్రకారం జారీచేయబడ్డ ఉత్తర్వులను ఎవరైనా ఉల్లంఘించడానికి ప్రయత్నించినా, లేదా ప్రోత్సహించినా, ఆ ఉత్తర్వులను ఉల్లంఘించినట్టు భావించబడతారు.

సెక్షన్ 9 : అబద్ధపు స్టేట్‌మెంట్

సెక్షన్ 3 క్రింద జారీచేయబడ్డ ఏ ఉత్తర్వు ప్రకారమైనా ఎవరైనా స్టేట్‌మెంట్ ఇవ్వాల్సి వచ్చినా, లేదా సమాచారం తెలపాల్సివచ్చినా, తప్పు అని తెలిసికూడా అధికారులకు తెలిపినా, లేదా రిజిష్టరు, రికా ర్డులో తప్పుగా చూపించినా శిక్షార్హులే. వారికి ఐదేళ్ళకు మించని జైలుశిక్ష, జరిమానా లేదా రెండూ విధించవచ్చు.

సెక్షన్ 10 (ఎ) : ఈ సెక్షన్‌లో నేరాలన్నీ పట్టతగినవి, జామీనుపై వదలడానికి వీలుకానివి. ( క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌కు సంబంధం లేనివి )